రంగనాధ స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

సోమవారం 3 మార్చి, 2025. 4 పేజీలు

విశాలాంధ్ర- నెల్లూరు : నెల్లూరు రంగనాయకులపేట లోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానము నందు మార్చి 9 వ తేదీ నుండి 20 వరకు శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవవాల సందర్భముగా ఆదివారం కరపత్రికలు, గోడ పత్రికను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ విడుదల చేశారు. ఈ కార్యక్రమం నందు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, వెంకయ్య ,పొంగూరు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :నెల్లూరు జిల్లాలో వరి కోతలు మొదలయ్యాయని,సాగు చేసిన 3.57 లక్షల ఎకరాల నుండి 11 లక్షల మెట్రిక్ టన్ను ల ధాన్యం వస్తుందనీ రైతులు,ప్రభుత్వం ప్రకటించిన నాణ్యత ప్రమాణాలు పాటించి, కనీస మద్దతు ధరను పొందటానికి జిల్లాలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలు పౌర సరఫరా శాఖ వారు ఏర్పాటు చేసి ఉన్నారని కావున ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటించి కొనుగోలు కేంద్రాలలో కనీస మద్దతు ధర కు విక్రాయించుటకు ఈ క్రాప,ఈ కే వైసీ చేసుకున్న రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించాలనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి కోరారు. కోతకు సిద్ధంగా ఉన్న పొలాల రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా షెడ్యూలు జనరేట్ చేయించుకొని కూపన్ పొందాలనీ. ఈ కూపన్ రైతుల యొక్క మొబైల్ నెంబర్ కి ద్వారా కూడా పంపబడుతుంది. ఈ కూపన్ కు 7 రోజుల సమయం వుంటుందనీ తెలిపారు.ఈ లోపల ధాన్యం పౌరసరఫరా శాఖ వారు , నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు,ఏ గ్రేడ్ ధాన్యం పుట్టికి 19720/- చొప్పున కొనుగోలు చేస్తారనీ ఒకవేళ ఆలస్యమైన పక్షంలో మరోసారి రీ షెడ్యూల్ కి వస్తుందన్నారు.బహిరంగ మార్కెట్లో మంచి రేటు పొందినట్లయితే ,రైతు బయట కూడా అమ్ముకో వచ్చనీ ఈ బహిరంగ మార్కెట్లో అమ్మిన రైతుల వివరాలు కూడా యాప్ లో పొందుపరచ బడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి పి. సత్యవాణి తెలియజేశారు.

హామీ నిచ్చిన 24 గంటల్లో

అమలుచేసిన మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసే కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగర శివారులోని భగత్ సింగ్ కాలనీలో మార్చి 1వ తేదీన పర్యటించారు. ఈ సందర్భంగా అదే కాలనీలోని మండల పరిషత్ పాఠశాలకు సంబంధించిన సమస్యలను ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు మంత్రికి ఏకరువు పెట్టారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి విశాలంగా ఉన్న పాఠశాల మైదానంలో ఆట వస్తువులు ఏర్పాటు, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. వెంటనే సాయంత్రానికి పిల్లలకు అవసరమైన అదునాతన ఆట వస్తువులు పాఠశాలకు చేరాయి. 24 గంటలు గడవకముందే మంత్రి నారాయణ చేతుల మీదుగా ప్రహరీ గోడ నిర్మాణానికి ఆదివారం ఉదయం శంకుస్థాపన జరిగింది. దాంతో రాజకీయ నాయకులు ఇచ్చిన హామీ ఏ ఆర్నెళ్లకో నెరవేరుతోందనే భ్రమలో ఉండే స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంభ్రమాశ్చర్యం తో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

నగరంలో 2 సెంట్ల ఇళ్ల స్థలం పంపిణీ:

నెల్లూరు నగరంలో మొట్టమొదటిగా 2 సెంట్ల ఇళ్ల స్థలం126 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పొంగూరు నారాయణ.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలను అందించే చేతల ప్రభుత్వం తమదన్నారు. 185 మంది నిరుపేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రాథమిక పాఠశాలలో వసతుల లేమి గురించి తెలిసిన వెంటనే తదనగుణంగా చర్యలు చేపట్టామన్నారు. పిల్లలకు అవసరమైన ఆట వస్తువులను ఏర్పాటు చేశామని అలాగే మైదానం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే ప్రారంభిస్తామని, అదేవిధంగా పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా నెల్లూరు నగరంలోని పాఠశాలలకు, పార్కులకు అవసరమైన ఆట వస్తువులు, జిమ్ ఎక్విప్మెంట్ తదితర వసతులు సమకూరుస్తామన్నారు. చదువులు, ఆటలు రెండింటి సమ్మేళనమే విద్యార్థి ఎదుగుదలకు కారణమవుతుందన్నారు. అదేవిధంగా భగత్ సింగ్ కాలనీలో నెల్లూరు బ్రిడ్జి నిర్మాణంతో నిర్వాసితులైన పేదలకు నష్టపరిహారంతోపాటు రెండు సెంట్లు భూమిని అందజేశామన్నారు. నష్టపోయిన నిర్వాసితులకు రెండు సెంట్లు భూమిని అందజేసే విధానాన్ని రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదింపజేసి, ప్రభుత్వం జీవో జారీ చేసిన తరువాత మొదటిగా నెల్లూరు నగరంలోనే 126 మంది లబ్ధిదారులకు అందజేశా మన్నారు. అలాగే మే నెల నుండి ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేస్తామని, రైతులకు 20 వేలు కూడా ఇస్తామన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని,అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేశామన్నారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పులు మిగిల్చింది,అప్పులు తీర్చుకుంటూ ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, ఇన్చార్జి ఆర్డీవో వంశీకృష్ణ, తహసీల్దార్ షఫీ మాలిక్,అదనపు కమిషనర్ నందన్, కార్పొరేటర్ షమీమ,జమీన్,స్థానిక నాయకులు వేమిరెడ్డి విజయ భాస్కర రెడ్డి, అనురాధ, ఎంఇఓ హమీద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 వారోత్సవాల్లో

పోలీసు సిబ్బందికి యోగా నిర్వహణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, ఆదేశాల మేరకు ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు యోగాసనాలు, మెడిటేషన్ మ్యూజికల్ చైర్ నిర్వహించారు. యోగా ఒత్తిడిని జయిస్తుంది.ఆత్మస్థైర్యం నింపుతుందని అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య అన్నారు. బందోబస్తులో ఎక్కువ సేపు నిలుచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.యోగ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలిఅని ఆమె తెలిపారు. అనంతరం యోగ గురువు మురళి ఆధ్వర్యంలో టౌన్, రూరల్ మహిళా పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు ప్రాణాయామం, పలు యోగాసనాలను, సూర్య నమస్కారాలు సామూహికంగా నిర్వహించారు.అనంతరం మహిళా పోలీసులకు మ్యూజికల్ చైర్ నిర్వహించి, విజేతలను నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పీ సింధు ప్రియ , ఉమెన్ పిఎస్ సీఐ సుబ్బారావు , యోగ గురువు మురళి, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

నారాయణలో క్యాన్సర్ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నారాయణ హాస్పిటల్లో క్యాన్సర్ రోగుల కొరకు ఆంకాలజీ విభాగాన్ని ప్రారంభించామని నారాయణ వైద్య విద్యా సంస్థల కో-ఆర్డినేటర్ డా? బిజు రవీంద్రన్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డా? బిజు రవీంద్రన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నెల్లూరు పరిసర ప్రాంత ప్రజలు అన్ని రకాల క్యాన్సర్ సమస్యలకు మెట్రోపాలిటన్ నగరాలైన చెన్నై, హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లవలసి వచ్చేదని, క్యాన్సర్ రోగులకు కూడా నెల్లూరులోనే వైద్య చికిత్సలు అందించాలనే మా ఫౌండర్ చైర్మన్ డా? పొంగూరు నారాయణ గ ఆశయాలకు అనుగుణంగా ఈ రోజు ఈ విభాగాన్ని ప్రారంభించిడం జరిగిందని తెలిపారు. అనంతరం నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా? పి. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకూ వివిధ రకాలైన పథకాల ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు వైద్య సేవలందించామని ఈరోజు మరో అడుగు ముందుకు వేసి క్యాన్సర్ రోగులకు కూడా వైద్య సేవలందించేందుకు నిపుణులైన వైద్య బృందంతో ఈ ఆంకాలజీ విభాగాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. బి. హరిప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ ఆంకాలజీ విభాగంలో మెడికల్, సర్జికల్, రేడియేషన్ ఆంకాలజీతో పాటు పాలియేటివ్ కేర్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రారంభం సందర్భంగా క్యాన్సర్ స్పెషలిస్ట్ సూచించిన వారికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ప్యాకేజీని అందిస్తున్నామని, ఇందులో మహిళలకు రూ.5100/- విలువచేసే సి.బి.పి, చెస్ట్ ఎక్స్, అబ్డామిన్ పెల్విస్ అల్ట్రాసౌండ్ స్కాన్, మామోగ్రామ్, పాప్స్మియర్, సీఏ 125 తోపాటు క్యాన్సర్ స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్, డెంటిస్ట్ కన్సల్టేషన్ ఉచితమన్నారు. అలాగే పురుషుల కొరకు రూ 3000/- విలువచేసే సి.బి.పి, చెస్ట్ ఎక్స్ రే, అబ్డామిన్ పెల్విస్ అల్ట్రాసౌండ్ స్కాన్, పీ ఎస్ ఏ (ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటిజెన్ టెస్ట్) తోపాటు క్యాన్సర్ స్పెషలిస్ట్, డెంటిస్ట్ కన్సల్టేషన్ ఉచితమన్నారు. ఈ అవకాశం మార్చి 2 నుండి 02-04-2025 వరకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా? ఎన్. శ్రీవిద్య మాట్లాడుతూ అత్యాధునిక చికిత్సలైన టార్గెటెడ్ థెరపి, హార్మోనల్ థెరపి, ఇమ్యూనో థెరపి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, క్యాన్సర్ పేషెంట్లే కాకుండా సాధారణ వ్యక్తులు కూడా

నారాయణలో క్యాన్సర్ సేవలు ప్రారంభం

(మొదటి పేజి తరువాయి) పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు.నారాయణ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా? బి. మనోభిరామ్ మాట్లాడుతూ క్యాన్సర్కు సంబంధించిన అన్ని రకాల శస్త్రచికిత్సలు చేసేందుకు అవసరమైన సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నారాయణ హాస్పిటల్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. పి. గురుసాయి రత్నప్రియ మాట్లాడుతూ క్యాన్సర్ మొదటి స్టేజ్ కంటే ముందుగానే గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలు ఉపయోగపడతాయని, అత్యాధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయని, క్యాన్సర్ గురించి బయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ వాకాటి విజయ్కుమార్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా? నాగేశ్వరరావు, మెడికవర్ సూపరింటెండెంట్ డా.యశ్వంత్ రెడ్డి, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ హెడ్ డా? బిందురెడ్డి, నారాయణ హాస్పిటల్ వైద్యులు, నెల్లూరు నగర సీనియర్ వైద్యులు మరియు జిల్లా ఆర్.ఎం.పి, పి.ఎం.పి అధ్యక్ష్యులు మరియు సభ్యులు, నారాయణ హాస్పిటల్ ఎజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి శనివారం ఆదాయం రూ5,02,157రూ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవ స్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంనకు 5,02,157 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహనాదికారి. కె. వి.సాగర్ బాబు తెలిపారు.

ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమం:ఎంపిడిఓ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వెదిక (పిజిఆర్ఎస్)కార్యాక్రమం సోమవా రం 10 గం లకు మండల లెవల్ ఆధికారు లు హాజరు కానున్నారు కావున మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు వారి సమస్యలపై వినతి పత్రం ద్వార అర్జీలు సమర్పంచాలని,సదరు అర్జీలను గడువు లోప ల పరిష్కరించబడునని మండలం లోని పంచాయతీ కార్యదర్శులంద రు మీ పరిధిలోని గ్రామలలో టాం టాం ద్వారా ప్రజలకు తెలియజె యాలని రాపూరు మండల అభివృ ద్ధి అధికారిణి భవాని తెలియజెసారు.

బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్ లోని పుట్ట దగ్గర వాటర్ ట్యాంక్ పక్కన ఉన్న ఎంపీపీ స్కూల్ నందు బిగ్ టీవీ ఆధ్వర్యంలో సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపులో జనరల్ డాక్టర్, కంటి డాక్టర్ మరియు చిన్నపిల్లల డాక్టర్ పాల్గొన్నారు. బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపు లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మెడికల్ క్యాంపులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బిపి షుగర్ కంటికి సంబంధించిన సమస్యలు మరియు చిన్నపిల్లల వైద్య సేవలు ఉచితంగా అందజేశారు. బిగ్ టీవీ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా బిగ్ టీవీ వారు ఇలాంటి మెగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్య సేవలు మందులు అందించడం చాలా గొప్ప పరిణామం అని కొనియాడారు. రాష్ట్రంలో ఒక్క రోజులు 100 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసిన ఘనత ఒక బిగ్ టీవీకే చెందుతుందని తెలియజేశారు.

స్పెషల్ గ్రీవెన్స్ డే ఎంపీడీఓ

విశాలాంధ్ర- కలువాయి: సోమవారం రోజు స్పెషల్ గ్రీవెన్స్ డే (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ యం, భవాని తెలిపారు, మండల పరిధిలోని అన్ని గ్రామాల వారు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, సదరు అర్జీలును నిర్ణీత గడువులో అధికారులు పరిష్కరిస్తారని, ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరుకావాలని ఆమె తెలిపారు

జనసేన అవమానాలను అధిగమించి అభివృద్ధి వైపు

విశాలాంధ్ర-ముత్తుకూరు: జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అనేక అవమానాలను అధిగమించి రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచిగా నేడు నిలిచిందని జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఆదివారం మండలంలో జనసేన పార్టీఆవిర్భావ సభ పోస్టర్ని ఆయన ఆవిష్కరి ంచారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,టీట్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ ల ఆదేశాల మేర కు మండలంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు.2014 నుంచి పలు పెరగని పోరాటం చేసి, ఎన్నో అవమానాలు ఎన్నో కేసులు, ఎన్నో పోరాటాలు, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ,ఒక దశాబ్ద కాలం పాటు ఎక్కడా కూడా వెనకడుగు వేయకుండా దినదినాభివృద్ధి చెందుతూ నేడు 2014లో కూటమిలో కీలక పాత్ర పోషించిందన్న పోషించిందన్నారు. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కనివిని ఎరగని రీతిలో వందకి 100% విజయం సాధించిన పార్టీగా జనసేన పార్టీ రూపాంతరం చెందడం ఎన్నికల గుర్తు శాశ్వతమైన గాజు గ్లాసు ఎన్నికల సంఘం వారు కేటాయించడం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి విజయోత్సవ ఉత్సవం సందర్భంగా ఈ నెల 14వ తారీకు పిఠాపురంలో జరగబోయే ఈ మహోత్సవంలో ప్రజలందరూ కూడా భాగస్వాములై జనసేన పార్టీకి అండగా నిలబడే విధంగా ఉండాలని ఆయన అలాగేఈసభని విజయవంతం చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ యొక్క పోస్టర్ని ఆవిష్కరించడం జరిగిందన్న జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బొల్లా ,అశోక్, సందూరి శ్రీహరి, ఎలికం గిరీష్ అఖిలేష్ గౌడ్, పెడకాల కిషోర్ ,కావలి మస్తాన్, రహమాన్, తేజ ,వెంకీ, సెల్లు ,సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆకాంక్ష మేరకు కూటమి బడ్జెట్

మండలపార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: పేద ప్రజల ఆకాంక్ష మేరకు కూటమి ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసిందని వలేటివారిపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనర సింహం అన్నారు. శుక్రవారం అసెంబ్లీ లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విడుదల చేసిన బడ్జెట్ పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది గా ఉందని వారు అన్నారు. ఆదివారం విశాలాంధ్ర విలేకరితో వారు మాట్లాడుతూ పేదల ఆశలను అభివృద్ధి వైపు మలిచే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్ ఉందని అన్నారు అన్ని వర్గాల వారికి న్యాయం సమకూరుస్తూ ఎంతో కూర్పుతో బడ్జెట్ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నారని అన్నారు ప్రభుత్వ స్కూల్లో ఉచిత విద్యుత్ అందించాలనేది ఎంతో గొప్ప విప్లవాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సాక్షిగా నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని అన్నారు అభివృద్ధి సంక్షేమంతో పాటు హామీల అమలకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని, రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్ కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారని పేర్కొన్నారు గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తే నేటి మా కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి బడ్జెట్ ద్వారా కేటాయింపుల ద్వారా అందించామని అన్నారు అన్నదాత సుఖీభవ అలాగే తల్లికి వందనం పథకాలు బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జల వనరుల శాఖ కు అధిక ప్రాధాన్యత అధిక కేటాయింపుల ద్వారా అందించటం జరిగిందని మొత్తం బడ్జెట్లో దాదాపు 6% ఆరోగ్యం వైద్య, విద్యా శాఖలకు కేటాయించడం జరిగిందని తెలిపారు బీసీలకు సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్లో పెద్దపేట వేశారని అలాగే ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాల అభ్యున్నతి అభివృద్ధికి బాటలు వేశారని అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు.

నెల్లూరు జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 వేడుకలు ఏ సి సుబ్బా రెడ్డి స్టేడియం లో జరుగుతాయని ఆదివారం ఎన్జీజీఓ హోంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడంజరిగింది జరిగింది. .ఆనంద్ కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు మార్చి 8 వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు ఈ నెల 6,7 తేదీలలో స్పెషల్ పర్మిషన్ 8 వ తేదీన సెలవు మంజూరు చేశారని ఈఅవకాశాన్ని నెల్లూరు జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మహిళా స్పోర్ట్స్ ప్రాంభోత్సవ కార్యక్రమం నకు కలెక్టర్ ఆనంద్ విచ్చేయుచున్నారని,ఈ కార్యక్రమమునకు ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కర్నాటి వెంకట శివారెడ్డి,ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆలపర్తి విద్యా సాగర్ గారు హాజరవుతున్నారని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా మహిళా ఉద్యోగులు అటు ఉద్యోగములో ఇటు కుటుంబాలలో ఎంతో ఒత్తిడికి గురి అవుతుంటారు కాబట్టి వారికి మానసిక ఉల్లాసం కోసం ప్రశాంతత కోసం మహిళలకు మూడు రోజుల పాటు ఆటలు సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు జిల్లా కార్యదర్శి రామకృష్ణ ,ఆంజనేయ వర్మ,కోశాధికారి ప్రసాద్ రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంచలయ్య,,ఉపాధ్యక్షులు కరుణమ్మ,కృష్ణం రాజు,సతీష్ బాబు,సంయుక్త కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ ,విజయ బాబు,కృష్ణ కుమార్ ,సువర్ణ,మహిళా నాయకులు స్వర్ణలత,నవోదయ,నగర అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి,మార్కండేయులు సురేష్ ,మధు,లక్ష్మి జానకి,షంషుద్దీన్,కిష్టమ్మ,సుమన తదితరులు పాల్గొన్నారు.

విశ్వనాథ స్వామి ఆలయం వద్ద

నేడు ఏకాంత సేవ

విశాలాంధ్ర-మనుబోలు :మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేటు వద్ద వెలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి ఆలయంవద్ద సోమవారం శివపార్వతులకు ఏకాంత సేవను నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో వేలాది స్వీట్స్ పండ్లను సమర్పిస్తారు. భక్తులకు స్వామివారి 15వేల రుద్రాక్షలను అందజేయనున్నారు. సంతానం లేని వారికి సంతానం వివాహం కాని వారికి వివాహం అవుతుందని అన్ని కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం.ఈ కార్యక్ర మంలో పాల్గొని దేవుని కృపా కటాక్షాలు పొందాలని అర్చకులు శ్రీనివాసులు కోరుతున్నారు.

ప్రభుత్వం గిట్టుబాటు ధరకు తగ్గకుండా
ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
బీజేపీ జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర-మనుబోలు: ప్రభుత్వం గిట్టుబాటు ధరకు తప్పకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నేత బోలా శీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ వరి పంట కోతకు వచ్చే సమయంలో ప్రతికూలమైన వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాల కారణంగా ధాన్యం ఆరబోసుకొనేందుకు కళ్ళాలు లేక ధాన్యం నిలువచేసుకునేం దుకు గోడౌన్లు లేకపోవడంతో రైసుమిల్లర్లు అడిగిన ధరకే ధాన్యం అమ్మవలసి రావడంతో రైతులు తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకుని తీవ్రంగా నష్టపోతున్నారు. మండలంలో ధాన్యం ఆరబోసుకునే కళ్ళాలు, ధాన్యం నిలువచేసుకునే గోడౌన్లు, డ్రయ్యర్లు ఏర్పాటు చేయించి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రభుత్వ మద్దతు ధరకు తగ్గకుండా రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

వ్యాపారవేత్తను ఆశీర్వదించిన మంత్రి నారాయణ

విశాలాంధ్ర-రాపూరు: తెలుగుదేశం సీనియర్ నేత ఎఎంసి మాజీ వైస్ చెర్మన్ గంగి శెట్టి వెంకటేశ్వర్లు సోదరుడు శివ కుమారుడు విష్ణు చరణ్ నెల్లూరు లోని మినీ బైపాస్లో, టిటిడి కల్యాణ మండపం ఎదురుగా మానియా గాడ్జెట్ మొబైల్ షోరూం ప్రారంభోత్సవానికి మంత్రి నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణకు శాలువాతో పుష్పగుచ్చం అంద జేశారు ఆయన మొబైల్ షోరూంలో వున్న వస్తువులను ఆసక్తిగా తిలకించారు. యువత వ్యాపారంలో రాణించి గొప్ప స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని పంటపాలెం గ్రామంలో ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి హైవే రోడ్ల విస్తరణ కోసం బూడిదను తరలిస్తున్న టిప్పర్లు ఢీకొని రాత్రి ఒక బాలిక గాయపడటంతో గ్రామస్తులు టిప్పర్లను తిరగకుండా అడ్డుకున్నారు. అయితే వారి లోటుతో టిప్పర్లు వెళ్లడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే బూడిద గాలికి రోడ్డుపై పడటం వాహనాలు వెళ్లేటప్పుడు ఎగిరి వాహనదారుల కళ్ళు,తలపై పడుతుందని అందువల్ల అనేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. వాహనాలు నిలిపివేయడంతో స్థానిక ఎస్సై విశ్వనాథరెడ్డి తన సిబ్బందితో వెళ్లి గ్రామస్తులు నచ్చజెప్పి వాహనాలను వెళ్లే విధంగాచేశారు. అలాగే భారీ వాహనాలు గ్రామాలలో చిన్నగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపకూడదు: ఎస్సై

విశాలాంధ్ర-వలేటివారి పాలెం: మద్యం సేవించి వాహనాలు నడపరాదని, బాధ్యత కలిగిన వారుగా వాహనాన్ని నడిపి ప్రమాద రహితంగా నిలవాలని వలేటివారిపాలెం ఎస్ ఐ మరిడి నాయుడు అన్నారు.శనివారం సాయంత్రం వలేటివారిపాలెం ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్, లైసెన్స్ మరియు వాహనాలకు సరియైన పత్రాలు లేనివారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మరిడి నాయుడు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని అన్నారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై వాహనదా రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలులో వెలసి ఉన్నటువంటి శ్రీ మనుబోలమ్మ నాగార్జమ్మ దేవస్థానం వద్ద ఆదివారం రోజు మనుబోలమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకము అర్చనలు నిర్వహించారు. ఈనాటి పూజ ఉభయకర్తలుగా దువ్వూరు సుధాకర్ రెడ్డి, రాజేశ్వరమ్మ వ్యవహరించారు.

ఆరోగ్యరంగానికి కేటాయించిన నిధులపై నిరాశ: ప్రజా ఆరోగ్యవేదిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్లో ఆరోగ్య రంగానికి కేటాయించిన నిధులపై ప్రజా ఆరోగ్య వేదిక తీవ్రమైన ఆందోళనను నిరాశను వ్యక్తం చేస్తోంది. ప్రజారోగ్యం కొరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన మార్గదర్శకాలు మరియు మన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పరిశీలిస్తే మన రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి కేటాయించిన నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. బడ్జెట్ పత్రాల ప్రకారం వైద్య, ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖకు కేవలం 19,264.63 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి లో 6% ఆరోగ్య రంగానికి కేటాయించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన దానికి పూర్తిగా విరుద్ధం. ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల పూర్తి నిర్లక్ష్యాన్ని చూపుతుందని ప్రజా ఆరోగ్య వేదిక భావిస్తుంది. స్థూల రాష్ట్ర ఉత్పత్తి లో 2.5%కి పెంచుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదు. ఈ బడ్జెట్లో ఆరోగ్య రంగ కేటాయింపు జీఎస్డీపీలో 1.5% కంటే తక్కువగా ఉంది. ఈ కేటాయింపు కీలకమైన ఆరోగ్యరంగాన్ని చాలాకాలంగా నిర్లక్ష్యం చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రులలో తగినంత మౌలిక సదుపాయాలు లేక నాణ్యమైన ఆరోగ్యసేవలనుఅందించడంలో .ప్రభుత్వాసుపత్రులు అనేక ఇబ్బందులు పడుతున్నాయి. సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటం వల్ల ఆరోగ్య వ్యవస్థ మరింత కుంటుపడి, సకాలంలో సమర్థవంతమైన వైద్యాన్ని అందించ దంలో ఆటంకాలు ఎదుర్కొంటున్నాయి. అంతేకాకుండా, మారుతున్న మరియు పెరుగుతున్న సంక్లిష్ట వ్యాధి విధానాలు దృఢమైన మరియు బాగా నిధులు కేటాయించిన ఆరోగ్య వ్యవస్థను కోరుతు న్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కేటాయించిన బడ్జెట్ విలువను మరింత తగ్గిస్తుంది, ఇది రాష్ట్ర ఆరోగ్య అవసరాలను పరిష్కరించడంలో స్వల్ప పెరుగుదలను కూడా ప్రభావరహితంగా చేస్తుంది. ఈ తీవ్రమైన పరిస్థితిని సరిదిద్దడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణ నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని. డబ్ల్యూహెచ్ఓ యొక్క 6% జీఎస్ డీపీ సిఫా ర్సును చేరుకోవడానికి ప్రభుత్వం వెంటనే ఆరోగ్య బడ్జెట్ను ఎంచా లని,రాష్ట్ర వ్యాప్తంగా ఆసుపత్రి మౌలిక సదుపాయాలను మెరుగు పరచ దానికి ఆరోగ్య సంరక్షణ సిబ్బంది కొరతను పరిష్కరించాలని, అందుకు అవసం మైన అత్యవసర పెట్టుబడులు సమకూర్చాలని ప్రజా ఆరోగ్య వేదిక డిమాండ్ చేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడుడాక్టర్ ఎం.వి రమణయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిటి. కామేశ్వరరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక :ఎంపిడిఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరం నందు ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కార్యాక్రమం సోమవా రం 10 గం లకు మండలస్థాయి అధికారు లు హాజరు కానున్నారు కావున మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వారి సమస్యలపై వినతి పత్రం ద్వార అర్జీలు సమర్పించబడతాయని ,సదరు అర్జీలను గడువు లోప ల పరిష్కరించబడ తాయని ఎంపిడిఓ నరేంద్రదేవ్, తహసీల్దార్ అబ్దుల్ అమీద్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఎన్టీఆర్ భరోసా కింద పంపిణీ కార్యక్రమాన్నిమండల కేంద్రంలోని పాత దళితవాడలో పార్టీ మండల కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబంలో పింఛన్ వస్తున్న వ్యక్తి చనిపోతే ఆ కుటుంబంలోని తదుపరి పెద్ద అయిన భర్త గాని భార్య కానీ ఉంటే మరుసటి నెలలోనే పింఛన్ ఇచ్చే కార్యక్రమాన్ని తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం మత్యకారుల సంఘం టిడిపి నాయకులు అక్కయ్య గారు ఏడుకొండలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే బ్రహ్మదేవంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల మైనార్టీ టిడిపి నాయకులు అల్లిముత్తు పింఛలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

కోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండలం అక్కరాజువారి కండ్రిక గ్రామంలో.. శ్రీ సీత కోదండరామ స్వామి లక్ష్మణ ఆంజనేయ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవం ఆదివారం జరిగింది. అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయంతో జరిగే ఈ కార్యక్రమానికి శంకుస్థాపన అమరా చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీల ఐచ్చు కృష్ణ కుమార్ సంధ్య దంపతులచే వైభవంగా నిర్వహించడం జరిగింది. నిర్మాణ కమిటీ, గ్రామపెద్దలు, బంధు వర్గాలు సైతంపెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు.. శ్రీరామ నామస్మరణల మధ్య అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో శంకుస్థాపన మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. సంఖు స్థాపన మహోత్సవంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

అంగన్వాడీ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

విశాలాంధ్ర - దగదర్తి : తేజ ట్రస్ట్ ఫర్ దేవ సేవ ఆధ్వర్యంలో మండలంలోని ఉలవపాళ్ళ గ్రామంలో రెండు అంగన్వాడీ పాఠశాలలకు అవసరమైన రూ. 20,000 విలువైన ఫర్నిచర్, ఆట వస్తువులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్, దగదర్తి అంగన్వాడీ సూపర్ వైజర్ సౌజన్య పాల్గొని వస్తువులను పాఠశాల లకు అందజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్సై జంపాని కుమార్, అంగన్వాడీ సూపర్ వైజర్ సౌజన్య చిన్నారులకు వస్తువులను అందజేశారు. పాఠశాలకు, చిన్నారులకు అవసరమైన వస్తువులు అందించడం కోసం ఆర్థిక సహకారం అందించిన కావలి శాసనసభ్యులు పిపి మామిడాల సాయి కుమార్, ట్రస్ట్ ఫౌండర్ బత్తల వెంకట తేజ ను ను ఈ సందర్భంగా వారు అభినందించారు. ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బత్తల తేజ, మామిడాల కొండయ్య, టీడీపీ నాయకులు కప్పల సుబ్బయ్య, కప్పల మనోజ్, అంగన్వాడీ చిన్నారులు, సిబ్బంది, తల్లిదండ్రులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం బడ్జెట్

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్రంలో 2025. 26 పూర్తి బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమ దిశగా ఏర్పాటు చేయబడిందని జనసేన సర్వేపల్లి నియోజక వర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఆయన సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూరాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించే బడ్జెట్ గా ఉందని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సర బడ్జెట్ సంక్షేమం సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందన్నారు.రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందన్నారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా అభివృద్ధికి బాటలు వేసే విధంగా ఉందన్నారు. అన్నదాతలకు భరోసానిచ్చేలా ఏడాదికి 20,000 ప్రతి రైతు కి సహాయం అందుతుందన్నారు.సాగునీటి రంగానికి 18019 కోట్లు.పల్లెలు పట్టుకొమ్మలు అన్న మహాత్ముని వాక్కు అనుసరిస్తూ గ్రామీణ అభివృద్ధికి 18,990 కోట్లు కేటాయించారన్నారు. ఆక్వా రైతులకి విద్యుత్తు యూనిట్ 1.50 పైసలు చేయడం హర్షనీయం అని తెలిపారు. ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చయ్య నాయుడు లకు అభినందనలు తెలిపారు.

తిరుపతి ఎమ్మెల్యేను కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-కలువాయి : ఆదివారం జనసేన పార్టీ తిరుపతి ఎమ్మెల్యే అయిన ఆరని శ్రీనివాసులుని ఈనెల 14 జరగబోయే పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి తిరుపతిపార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు ఆయన ఇన్చార్జిగా నియమించిన సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గంలోని వెంకటగిరి బాలాయపల్లి రాపూరు కలువాయి మండలంలోని జనసేన నాయకులు తోట కృష్ణయ్య మరియు జల్లిరాజేష్ మరియు హరి ప్రసాద్, కొండాపురం కస్తూరమ్మ, గ్రంధి సురేష్, కలువాయి పవన్ మరియు శ్రీనాథ్ తిరుపతిలోని ఆయన నివాసులకు వెళ్లి అభినందనలు తెలిపారు.

తోటపల్లి గూడూరులో కాకాణి పర్యటన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలం, వరిగొండ గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి .జ్వాలాముఖి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతనంగా ప్రతిష్టించిన నాగేంద్రుని దర్శించుకున్న కాకాణి. కూటమిపాలన బాగాలేదంటూ కాకాణి ముందు పెదవి విరిచిన ప్రజలు.మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలకు మేలు చేస్తే, కూటమిపాలనలో పచ్చ తమ్ముళ్లు తమ మేలు చేసుకోవడం తప్ప, ప్రజలను పట్టించుకోవడం లేదు. ఆడబిడ్డ నిధి,నెలకు1500/-లు ఇస్తానని ఇంతవరకు ఇవ్వకపోగా రెండవ వార్షిక బడ్జెట్లోనిధులు కేటాయించకపోవడం దుర్మార్గం.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ భృతి నెలకు 3000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చి,బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ఊసే లేకుండాచేయడం, నిరుద్యోగులను దారుణంగా మోసం చేయడమే.మహిళలు ఎదురు చూస్తున్న ఉచిత బస్సు ఎప్పటికీ వస్తుందో తెలియక, అగమ్యగోచరంగా మారిన పరిస్థితి. తల్లికి వందనం అన్నదాత సుఖీభవకు అర - కొరగా నిధులు కేటాయించడం చూస్తే, అర్హత కలిగిన లబ్ధిదారులను పక్కన పెట్టనున్నట్లు స్పష్టమైంది. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పేరిట చంద్రబాబు మహిళలను మోసగిస్తున్నాడు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు ఇచ్చిన హామీలు అధికభాగం దాదాపుగా అన్ని అమలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులకు, కార్యకర్తలకు, సానుభూతిపరులకు ఏ పని చేయరాదంటూ మాట్లాడిన చంద్రబాబు ముఖ్యమంత్రి పదవికి అర్హుడు కాడు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాజకీయాల కతీతంగా, పార్టీల ప్రమేయమే లేకుండా,అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకంగా పథకాలు అందించిన విధానాన్ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఎవ్వరికీ అన్యాయం జరిగినా,పోరాడు తాంతప్ప,విడిచిపెట్టం అని కాకాని అన్నారు.

ఉపాధ్యాయురాలి కుటుంబానికి బిటీఏ ఆర్థిక సాయం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఉపాధ్యాయురాలి కుటుంబానికి భరోసాగా బి టి ఏ 1,00,014/- దాతృత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దర్గామిట్ట, నెల్లూరు నందు పని చేస్తూ అకాల మరణం చెందిన బి.అంకమ్మ కుటుంబ సభ్యులకు బిటిఏ నెల్లూరు జిల్లాశాఖ 1,00014/-రూపాయలు బిటిఏ రాష్ట్ర వ్యవస్థాపకులు నూకలపాటి. రమణయ్య ఆదివారం దైకాస్ రోడ్ ని మేడం ఇంటి నందు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి టీ ఏ కుటుంబ సభ్యులు ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేయడం గొప్ప విషయం అని ,దీన్ని ఇంకా బలోపేతం చేసి సభ్యులకి ఇంకా ఎక్కువ మొత్తంలో ఆర్థిక సహాయం అందించాలని, మిగతా అన్ని విషయాల్లో కూడా సంఘం వారికి చేదోడు వాదోడుగా ఉండి ముందుకునడిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ , లక్ష్మయ్య జిల్లా, జిల్లా గౌరవాధ్యక్షులు చిన్నయ్య ,అధ్యక్షులు మణి సుబ్బు,ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్, సీనియర్ నాయకులు కరుణాకర్, జిల్లా కార్యదర్శి నరసయ్య , జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్,జిల్లా కార్యదర్శి ఖాజా రంతుల్ల, మహిళా కార్య దర్శి భాగ్యమ్మ, అంకమ్మ మేడం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మార్చి 9న 105 శంకుస్థాపనలు : ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ అర్బన్ డివిజన్ల నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిర్వహించారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాజీ మేయర్ భానుశ్రీ తదితరులతో కార్యకర్తల సమావేశంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒకేరోజు 105 శంకుస్థాపనలు ఉన్నాయని స్థానిక ప్రజలే శంకుస్థాపకులు చేస్తారన్నారు. ఉదయం 6:30 కే తొలి శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. 51 చోట్ల తానే స్వయంగా పాల్గొంటానన్నారు. 54 చోట్ల కూటమి పార్టీ నేతలతో కలసి తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొంటారు. కేవలం 60 రోజుల్లో ఈ పనులను పూర్తిచేసి, ప్రజలచేతే ప్రారంభోత్సవాలు చేస్తాం. రాష్ట్రానికే ఆదర్శంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని నిలుపుదాం అన్నారు. ఎక్కడా హంగు, ఆర్భాటాలు వద్దని మార్చి 9న కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోండన్నారు. చరిత్ర సృష్టించే కార్యక్రమాన్ని మనం చేస్తున్నామని అని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యకర్తల కష్టం, కన్నీళ్లు తనకు తెలుసునని కార్యకర్తల ప్రయోజనాలే తనకు ముఖ్యంమని వారికోసం ఎంతవరకైనా వస్తానన్నారు. ప్రజలకు పనికివచ్చే పనులు చేయాలన్నారు. రాజకీయ వేధింపులు వద్దు అని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భాష్యం పాఠశాలలో ఘనంగా

సైన్స్ యక్స్ పో నిర్వహణ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు జిల్లా ఏ.సి నగర్ లోని భాష్యం పాఠశాల నందు తిరుపతి జోనల్ ఇన్ ఛార్జ్ లక్ష్మణ్ రావు ఆదేశాలు మేరకుఆదివారం "ఇట్స్ మై సైన్స్" పేరుతో "సైన్స్ యక్స్ పో" ఘనంగా నిర్వహించారు. సర్.సి.వి. రామన్ కి నోబెల్ బహుమతి పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని పిల్లలు అద్భుతమైన సైన్స్ నమూనాలు ప్రదర్శించారు. దీనికి ముఖ్య అతిథిగా వి. శ్రీకృష్ణ ప్రసాద్ ఫిజిక్స్ లెక్చరర్, ప్రభుత్వ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్) విచ్చేశారు. మొదట రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సి.వి రామన్ పరీక్ష నిర్వహించి అందులో ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. అద్భుతమైన నమూనాలనుతిలకించేందుకు తల్లిదండ్రులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ యొక్క ఆవశ్యకత ఈ కాలంలో సైన్స్ ఎంత అభివృద్ధి చెందిందో వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్

కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వ "ఎంపవరింగ్ ఇండియా యూత్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ ఇన్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్ " అనే నేపథ్యం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ , హెచ్ యం అస్మతాజ్ విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రమీల, కీర్తన, రూహీన్, సుమలత గారు, తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్‌లో వర్ధుషా నెంబర్ వన్

:ఎమ్మెల్యే సోమిరెడ్డి కితాబు

హీరోయిన్ సందడి -జబర్దస్త్ టీం హంగామా

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర -మనుబోలు: రియల్ ఎస్టేట్ రంగంలో వర్ధుషా సంస్థ నెంబర్ వన్ అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కితాబుఇచ్చాడు.ఎమ్మెల్యే సోమిరెడ్డి చేతుల మీదుగా మనుబోలు హైవే కొండూరు సత్రం సమీపంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అదేవిధంగా లోగోను ఆవిష్కరించారు. ప్లే వుడ్ ప్రారంభోత్సవంలో జబర్దస్త్ టీం చేసిన సందడి హీరోయిన్ల సందడి ఆకట్టుకుంది. ముఖ్యంగా సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. రియల్ ఎస్టేట్ సంస్థ ఏర్పాట్లు అద్భుతంగా చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ వర్ధుషా రియల్ సంస్థ రియల్ రంగంలో అడుగు పెట్టిన కొద్ది రోజుల్లోనే మంచి పేరు తెచ్చుకుందని ఈ సంస్థలో లేవట్లు అనేకం ఉన్నాయని ఈ లేఔట్ ప్రత్యేకత హైవేకి దగ్గర్లో ఉన్న అన్ని వసతులు కలిగి ఉండడం సంతోషంఅన్నారు .తన నియోజకవర్గంలో ఇలాంటి లేఔట్లు సంస్థ ఎండి వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హీరోయిన్లు నిధి అగర్వాల్, ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ వర్ధుష రియల్ ఎస్టేట్ కంపెనీలో ప్లాట్లు కొన్నవారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. హైవేపై రెండు అడుగుల దూరంలో ప్లాట్లు లభించడం అదృష్టంగా భావించాలన్నారు.అనంతరం ఎండి వాయుగుండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లేఅవుట్ ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి కు రుణపడి ఉంటామని అన్నారు. అదేవిధంగా తమ సంస్థ ముందుకెళ్లేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మండల వ్యాప్తంగా నాయకులు, జిల్లా వ్యాప్తంగా రియల్టర్లు పాల్గొన్నారు.

ఫిర్యాదుల దినోత్సవాన్ని ఉపయోగించుకోండి: తహశీల్దార్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బుచ్చిరెడ్డి పాలెం మండల ప్రజలందరికి సోమవారం ఉదయము గం 10.00 లకు బుచ్చిరెడ్డిపాలెం మండల తహశీల్దార్ వారి కార్యాలయము నందు ప్రజా విజ్ఞప్తుల దినము నిర్వహించబడును. పై కార్యక్రమమునకు మండల స్థాయి అధికారులు అందరూ హాజరు అగుదురు. కావున మండల ప్రజలు తమ యొక్క సమస్యలు ఏమైనా ఉంటే మండల కార్యాలయము నందు జరిగే ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక నందు తమ సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ రూపములో తెలియజేసి పై కార్యకారమమును సద్వినియోగము చేసుకోగలరు.